నమస్తే తెలంగాణ

# అలుపెరగని కృషితోనే దేశాభివృద్ధి

## మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

సిటీబ్యూరో, మార్చి 21(నమస్తే తెలంగాణ): ఆలుపెరగని కృషితోనే దేశం అభివృద్ధి చెందుతుందని, ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో వార్షిక స్టూడెంట్ ఫెస్టివల్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఇందుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్వీఎస్ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొ.అజయ్ ధార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ, మెట్రో నిర్మాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని, కానీ, మహానగరంలో మెరుగైన రవాణా సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో సమష్టిగా పనిచేసి ప్రపంచంలోనే తొలి పీపీపీ విధానంలో అతి పెద్ద మెట్రో రైల్ ప్రాజెక్టును నిర్మించినట్లుగా తెలిపారు. భావితరాలు అంకుఠిత దీక్షతో పనిచేస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. శాస్త్రీయ సాంకేతిక రంగంలో వినూత్న పరిశోధనలతో ఐసీటీ ముఖ్య భూమికను పోషిస్తుందని ప్రొ. దార్ కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా సంయుక్త కార్యక్రమం సాయపడుతుందని డా.మంజునాథ్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఐసీటీ డైరెక్టర్ డా. డీ శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.




ఐసీటీ వార్షిక ఫెస్టివల్‌లో ఎన్వీయెస్ రెడ్డితో పాటు పాల్గొన్న పలువురు ప్రముఖులు